స్కెచ్

# ధ్వనీ - ప్రతిధ్వనీ

"యూనివర్సిటీ బాబులా! కొంతలాగ సర్దుకోయె. ఓలమ్మ సరుదుకోకుంటె గుద్దేర జేత్తావేఁ వేఁ... నూడు కండట్రు బాబు అ... అఁ గాదు మరీనూ... ఆ బాబులు కూసుంటారు సరుదుకోండఱ్రా.

కండట్రొచ్చి సెప్పితే జరుగుతారు సే-నాను సెప్పితే ఇంటారా...

ఓరి పోలినాయుడు, ముందు సోటుందట్రు నీ కాడ... అల్లా మీన జాగాఉంద బాబు. ఎంత కని నిలబడతారు బాబులు. కూకోండి సర్దుకూని

అల్లది, పెద్ద రోక లొత్తేనే ఒడ్లు నలుగుతాయే. నాను ముందే సెప్పినాను. కండట్రు బాబు. జరగండఱ్రా. గుంత జరగమంటే మరీనూ.

అల్లదేటే సోటు. ఆపరించీడానికి నీ బాబు కాడి మూటనుకున్నావా బస్సు. అందరివీ డబ్బు లిత్తున్నాం అందఱీఁ కూకోవాలి. ఇయ్యెక్కడి తింగాణి కబుర్లో లమ్మ... కూసోండి బాబు సరుదుకూని.

కండట్రు బాబు నేను సెప్పనేదా ఈల్ల గాడు, అఁఅఁ... జరగండఱ్రా ఈ పాటికి.

అవును బాబు, అందరి సేమఁకూఁ జూసుకోవాలా, ఒక్కళ్ళీఁ ఆపరించీత్తే ఎనాగఁ...

అన్న నాకాలు మట్టేసి నారేయ్... ఓలమ్మ గుంట కళ్లు మీనకిబోతున్నాయే.. ఏంటొలె కాలు మట్టీసి. పేణం సిరుసు కత్తిపోనాది. నాయమ్మ ఒల్లిరుసుకు నడకే...

అన్న. ఇరకాట వయిపోయిందే... మీదన కూకోబెట్టీసి ఎనక కూకుండిపోనాడు కండట్రు. ఎలాగ సత్తే ఏటిగావాలి, అల్ల డబ్బులా ల్లాడి కేసుకున్నారు గందా. ఏటోయ్ మీనకి పొడుసు కొత్తావ్! బాబులు అనాగే నిలబడిపోనారు! అల్లా యెదర జించిన్దగ్గిరి ఈ మేలవంతా దిగిపోతాదినే

అవును బాబు ఇది బారగ సేపలబస్సే ఆయిపోనాది. కంపు... ఓలమ్మ అన్నీ సేపల గంపలే పడిసేసినారు.

అల్లకేం డబ్బు లిత్తున్నారు గందా అని ఏసేసుకుంటున్నారు. ఇందల కూకున్నోళ్ళు సత్తే బతికితే-

అల్లా ముందు కూకున్న పంతులుగోరు కండువాయి అడ్డవెట్టుకుని, ముక్కట్టుకూనే కూకుండిపోనారు పాపం...

అయిగోటండి, అల్లామీన చీట్లుకింద బడసేసినారు సేపల గంపలు.

ఓలి మీ సేపలుకుండ, ఇయ్యాళ ఎవరుగొంటూరె పోర్ణమికి తానాలి కెల్తున్నారందరూను. బేమ్మర్లు జిందా లేసుకుంటారు కదు బాబు... అల్లా బాబు నడుగింకా. మాద, గొల్లలోత్తేరు

అన్నదే బాబు సినవోత్తేరు. మాం గొల్లలోత్తేరంతాం

బాబులు నిలబడేఉండి పోనారు... యాడికెల్తారు బాబు?

అన్న, మీరూ సింహాఁచలవేఁ మావూ సింహాఁచలవే బాబు, బాబులే. మాతోటే వత్తున్నారె.

సింహాఁచలవు దారె తెలీదా? మాతోటి రండి బాబు.

అచ్చ, అల్లాసంత మారకట్టుకాడ దిగితే, ఆమీన రోడ్డునో సింహాఁచలం బస్సు అగిపిత్తాయి బాబు

బాబూ కండట్రుబాబు అల్లా మారకట్టు జంచను దగ్గిరి దింపెయ్ బాబు. సింహాఁచలం బస్సుకెళ్ళి పోతాం

అల్లా టూడెంటు బాబులు కెరిక నేదట సింహాఁచలవు, అప్పన్న కొండెప్పుడూ ఎక్కనేదా బాబు? సాఁవి సలవమా సెడ్డ సలవసెండి. దరిసినిం సేసుకున్నోల్లిదే పున్నెం!

"స్వర్ణ"

ఆడేటిబాబు పెద్దపెద్ద మారాజులే ఒత్తారు. బాబుకి మొక్కులు తక్కువా? అట్టాది వరణవ్వా సాఁవి కాడికొచ్చి మొక్కులు సెల్లించుకుంటారు బాబు.

ఇప్పుడేవుంది బాబు సిన్నసిన్న పండగలికి. ఇశాకంలో మా గొప్ప సంబరం జరుగుద్ది సెంది.

అఁ...అఁ... నా సెల్లక పోడఁవేఁటి, సముచ్చరానికి పది సరులూ ఎల్లవలిసిందే బాబు పాదాల కాడికి. ఇశాకంలో మా వోల్లు బజినితోటే వత్తారుఁ. నాకు కొత్తనుకున్నారా సాఁవికాడి కెల్లడానికి!

కండక్టరుబాబు మారకట్టు జంచనొచ్చేత్తం నేదా. అన్న, డయివేరు దాటించేత్తున్నాడే. ఇదిగోటి ఇదికాద సింవాఁచలవెల్లే మారకట్టు జంచను? ముందుకు నాకొచ్చేసినాడు. ఎనక్కి నాగల్ల తావని. దిగండిబాబు అల్లయ్యే సింవాచలం బస్సులు.

ఉష్, ఓ లుండవే కంగారి. ఆ బాబుల్ని దిగనియ్.

* * *

బాబులు కాళ్ళుపొడుగు ముందొచ్చి గూకున్నారు బస్సు. ఇడేబాబు సింవాఁచలం బస్సు.

పారిరాయే... పారిరాయే దిక్కులుమారిగున్న బస్సెల్లిపోగల్దు. ఓస్ రాయే. అమ్మ ఈపాటి దానికే ఒగిర్చిపోతుంది వడుసుదాయి! కొండే వెక్కుతావోలమ్మ! నా కాసేం జూత్తావు బసెక్కు...అమ్మయ్య, ఆదికేశవుడా, అప్పన్న బాబు!

ఏం కండక్టరుబాబు బస్సాగ్గేతారా బస్సాగెత్తారని పారొచ్చినాఁవే, బాబ్బో బొగ్గేదురు సాఁవి దరిసినం జేసుకోవాలి.

బాబు రైటె వెంత.

అన్న, ఇక్కడే పొద్దోనాది. బాబ్బాబు నీ కడుపు సల్లగా, బస్సాగ్గేదురు!

అవును బాబు మరి ఎనిమిదయి పోనేదా. పొద్దెక్కిపోతే...ఒక చనం ముందెల్లితేం బాబు? ఇయ్యాలి టూడెంటు బాబులూ ఎక్కేరు.

అవున్నే మీకు మాటగాదా మరి.

అల్లా సార్లచొక్కా బాబు మూల్నిరుక్కుపోనారు. ఏం బాబు మీకు బాగుందా లక్కడ.

ఏంటోలమ్మ ఇంకా ఎక్కించేత్తున్నారు బస్సు.

ఏం కండక్టరు బాబో టయివవ్వనేదా? ఒగ్గియ్యండి బాబు పొద్దెక్కిపోతంది. డయివేరు అల్లా మదుంమీనే గూకుండిపోనాడు.

అప్పన్న బాబు సలవ సూపు, ఎంతసేపుడికి కదిలినాది తల్లె. ఓరి దిక్కులు సూడకె కమ్మలట్టుకో. బేకేసేడంటె బుర్రమీన తగలగల్దు.

ఇదా బాబు, మర్రిపాలివుఁ...ఇల్లిదే తేసిని పోలీసోల్లది.

ఇయ్యాల్య, జొన్నసేలుకావు బాబు గంటిసేలు.

కాన, బాబులు కేంతెలుసు, చదువుకునోరికి యగసాయం సంగతి! గంటన్నం దిన్నారు గనక నా మారాజులు.

ఇయ్యేటిసెట్లు బాబు, అల్లా మిలట్రీ ముండా కొడుకులొచ్చి నాశినంచేసి పారిసినారుగాని, ఒకరకవాఁ ఒకజాతో, అన్నిరకాల మావిడిపల్లొ దొరికీయి బాబు. యుద్ధవొచ్చి తోటలన్నీ పర్ర సేసీసింది. పెద్దపెద్ద మానులు నరికియ్యడం రోడ్లె సియ్యడం, తోటలన్నీ దుంప నాశినం చేసేసినారు కదు బాబు.

ఇల్లిదే గోపాలపొరవుఁ. అదిగోటీ అల్లక్కడే ఇమానాలు వాలతాయి. అదిగోటీ అల్లా పర్ర కాడ బాబు. మా రాజులంతా అల్లందులోనే వాలతారు.

బాబూ, గాలోడెలాగెల్తది; ఆకాశంమీన?

నాకేటితెలుసు బాబు, ఎనాగ్గాకుంట్రో ఎనాగెల్తారో.

ఊరుకోయే గుంట, మాబాగ తెలిసున్నదానాగ వాగేత్తున్నావు. అల్లా బాబులు సెప్తున్నదినుకోక.

అవునుబాబు మరి, బస్సెనాగెల్తుందో అదీ అనాగె.

బాబూ, మనదేవూరు?

దేశంకాని దేశం వొచ్చి, చదువుతున్నారు బాబులు.

ఏటేటి సదువుతున్నారు బాబు? ఇంగిలిపీసు సిత్త మాకేటితెలుసున్నె సదుం సంగతి.

బాబులందరూ కలకటేరు లయిపోతారే... ఏంబాబు మీకు కలకటేరుద్దోగం రాదా?

వల్లకోయె తెలుసును! ఏంబాబు కలకటేరుద్దోగం రాదా మీకు?

మాబాబుకి మంచుద్దోగం రావాలి. ఏంబాబు ఉద్దోగ ఒత్తే నాను గేపకవుంటానా అల్లా మనిషి గుంటతో సింవాఁచలం బస్సెక్కినాదని?

ఇల్లీ శరవతాలా బాబు? ఇయ్యన్నీ సావి దిరిగినియ్యిగాద! వరావతారంలో సాఁవి ఇక్కడే దిరుగోటడ.

మాకేటి తెలుసు బాబు ముసులోల్లు సెప్పి నిర్యోగందా. మరాటోల్లు కతల్లో సెప్తారు బాబు, సామి సిత్తంత. ఇల్లెక్కడ పంది దవసం జేత్తుందని రాజుగారు కొట్టేసేసినారట. అల్లా శిరసుమీద దగిల్న దెబ్బ సాఁవికి సీవినెత్తురు గారతుంటుది బాబు ఒప్పుడూ. దానికే గందం పట్టేత్తారు, రోజూ సాఁవికి. సావి గందపు ఇశాకాన్ని ఒలుత్తారుబాబు.

అఁ అఁ...సలవకే అనాగ పూత్తారు బాబు. అల్లారాఁజు బసవ వయిపోనాడంట, రాజ్జపూ పోనాదంట.

ఇంకెంత దూరం బాబు, ఇదిగోటి సింవాచలం వచ్చేసినాంగందా.

సావిపాదాలకాడికి వాలిపోనాం. కంటట్రుబాబు ఇశాపట్నానికి బస్సెప్పుడొగ్గత్తారు?

సాఁవి దరిసినం సేసుకొచ్చేయడవే గందా రెండు సెనాలాకండి బాబు వచ్చేత్తాం.

* * *

బాబులు అల్లయిగో మెట్లు. అనాగే ఎక్కాలి బాబు.

ఏటి బాబు కాపీలా? కాపీలుచ్చుకూని దేవుణ్ణి సూత్తారా! అన్నీ తప్పుకద బాబు. ఇయ్యాల పున్నవ. సాఁవికి దణ్ణపెట్టుకుని కాపీలు దాగండి బాబు.

దరమంసేసుకోడానికి దమ్మిడీలుమార్సుకోరా?

నడండి బాబు. పరిగెట్టకండి బాబు, కాళ్లట్టేత్తాయి. ఎయ్యిమెట్లున్నాయి ఎరికా?

గుంట కులాసా తన్నేత్తుందే. నిదానంగా నడ్రాదా, అల్లా బాబుల్తో పరిగెట్టగలవనా?

ముక్కుమీనే ఉంటదోలమ్మ కవురుసం. అల్లా బాబుల్తో ఎక్కగలవనా ... ఓలమ్మ ఎక్కోలె...

అదేమిటి బాబు ఆయాసపడి పోతున్నారు, అల్లాబాబు మరీను. కాంతాగిరండి బాబు. అల్లా బాబు మూర్చబోతున్నట్టున్నాడు. మా అమ్మి సూడండి బాబు రఁయ్యిమని ఎక్కేత్తుంది. ఓలాగవె ఇల్లీబాబు లీకుగులు బడి పోనారు.

అల్లాకాసదార దగ్గిర తానంజెయ్యిరా? కాంత ముఖం గడుక్కోండి బాబు కల్లు తిరుగుతున్నయన్నారు గందా. నాను బుర్రతడుపుకుంటాను.

ఓలిరాయె బుర్ర తడపకుండేనా గెల్తాయేయ్ సావిఁకాడికి.

ఓలబ్బో దీనికొచ్చేసింది గోటు. తానం జెయ్యవా?

సూడండి బాబు మాఅమ్మికి పేసనొచ్చేసింది.

ఇల్లిదిగ్నెసురిడి ఇగుస్సం. దణ్ణంవెట్టుకోండి బాబు, సదువు కున్నోరు గందా.

అల్లాపైది ఆంజనేయులూరిగుడి ... బాబు మొకం దిరుగుతుందా? మా అమ్మి ఎక్కుత్తుంది కొండ. సూడు, బాబులు మొకాలు డోక్కుపోనాయి! ఏనాడైనా సాఁవికొండెక్కేరు గనకనా!

ఇంకెంత బాబు మూడొంతులొచ్చేసినాం.

ఒస్స్, ఉండండ్రా ఏత్తాం దమ్మిడీలు! బారుగ సిన్నప్పుడే నేర్పించేసినారు అడుక్కోడం. కోతున్నాగ పీకేత్తున్నారు. సుడ్డోల్లు, నడ్డోల్లు నాగ ఇదెక్కడి కరమంరా! అవును బాబు పెలి గుంటుకు, గుంటా అడుక్కోడవే.

బాబు ఈ మూకతో మనం తట్టుకోనేం నడండిబాబు పొద్దెక్కి పోతంది.

గుల్లంటూరా బాబు. సాఁవికి మొక్కన్న తరవాత తలియొద్దా? ఆడోల్లయితే మగోల్లయితే రోజుకెన్ని మొక్కుబల్లు సాఁవికి!

మా అమ్మికీ ఉంది బాబు మొక్కు, పెల్లై మంచి మొగుడొచ్చినాక...

బస్ ఊరుకోయె నాను మొక్కుకున్నాను. మొక్కుకోపోతే మంచి మొగుడెనా గొత్తాడు. నవ్వుతారేటి బాబు.

సాఁవి కటాచ్చం లేంది సీఁవ సిటుక్కున గదుల్తుదా?

కొండమీన కొబ్బరి సెట్లుంటా రేటి బాబు, మాబాగ కాత్తాయి. కాయలూ పలావుచ్చాలూ, పనసపల్లు, అనాసపల్లు. ఈ కొండమీనంతా అల్లదేగదు బాబు, ఎన్ని పండుతాయి. కాలం గాదుగాని మా ముమ్మరం గుంటాయి బాబు.

ఇయ్యాసెట్లన్నీ సంపెంగం పూలుబాబు, పసుపు సెంపెంగ..సాఁవికి గులాపూలుతోటే ఉందిబాబు పెద్దది.

అన్న, అదేటె తిన్నగ నడక. పూలుతియికే పాటోడు సెట్టుమీనే ఉన్నాడు. మా గొటుగ కొప్పునో ఎట్టుకుంటావుగాని రా రాయే.

మా అమ్మికి పూలంటే మా సరదాబాబు. ఓలిరాయే అడుసూత్తాడు. అల్లడుగో కేకలేత్తున్నాడు.

ఒల్లకోబాబు. పిల్లదాయి కొప్పులెట్టుకోడానికి తీసుకుందొక్కపువ్వు... సేనసే రాయే.

అదేటిబాబు ఒక్కపువ్వుకే కసురుకుంటావు? సూడండిబాబు ఎనాగ కూత్తున్నాడో ఓలమ్మి లియ్యోద్దంటె ఇనుకున్నావా?

ఊరుకోబాబు కావలిత్తే డబ్బితిచ్చేత్తాం. అదేటి కపుర్లొగ్గేత్తున్నావు!

నడునడేలమ్మి...

తిన్నగనడే అని సెప్పుతూనే ఉన్నాను. సూడంటి బాబు ఎన్ని మాటులిసిరిసేడో అడు!

* * *

తొంబతోసేత్తున్నారె..ఓలమ్మ బారుగాగబడి పోతున్నారె. కండట్రుబాబు మారెండుకు టిక్కట్లియ్యివా. ఆడదాయల్ని సూడుబాబు.

ఈ టూడెంటుబాబు లిందులోనె గూకున్నారె. బాబ్బాబు కండట్రుతో సెప్పి టిక్కట్లిప్పియ్యండి బాబు

నీ కడుపు సల్లగుండి...సాఁవి కటాచ్చం కండట్రుబాబు .

బాబులు మాక్కన వడకుండొచ్చిసినారు. నరిసింగ సాఁవి అవతారాలు సూసినారా?

సూణ్ణేదాబాబు! గుడి తూరు పెంపుని అమ్మోరు గుడిపక్కన. సాఁవి దరిసినాలున్నాయిబాబు. ఎన్నిగ్నాలూ, ఎన్నిగ్నాలూ. అల్లదే బాబు మా సిత్రవలున ఇగ్నాలుసెక్కేరు. పోతిగ్నాలే, ఇగ్నాలు బాబు. తంబాలుమీద బొమ్మలూసినారా? ఎనాగ సెక్కినారండి, ఏనుగులూ, గుఱ్ఱాలూ, మనుసులూ...

కడమకెంపున సూసినారా రాతి రతంసాఁవి. దేవుతులు గట్టించిన గోపురాలు బాబు. అవులు తరం అయి గట్టనానికి, కోటి దేవుతులూ సాఁవి కల్యానాని కొచ్చోరట. ఏటి బాబు కల్యానం కనక వైకుంటం!

ఎనాగుంది బాబు సింహాచలవు. సావి మా సల్లని సావి లెండి.

బాబులు కోలిపోనారు! కాపీలు దాగినారా బాబు?

కట్టెలెరిగిన బాబులా మరి, సదువుకున్నారు. కలకటేరులు. ఏం బాబు అన్నీ జూసినారా, సాఁవి గుడెనక ... అన్న. ఆకాసి గంగ దగ్గిర తానం జెయ్యనేదా, ఇంత దూరవూ వచ్చి, ఏ పనుకుంతున్నారు బాబు, అ నీల్లిక్కడియ్యనా, కాశీనుంచొత్తున్నాయి బాబు!ఒంటిమీద కోన్నీళ్లు సల్లుకోలేక పానారా పోని!

టుయి వెంత బాబు? ఒంటిగంట దాటిపోనా దబ్బో!

ఏం బాబు తమరందరికీ పెళ్ళిల్లయినాయా నేదా?

అడిగితె తప్పేటి బాబు, సాఁవి సల్లగ సూడాలిగాని?

అయితె మాకాడ పిల్లలున్నారు నేసుకుంతారా?

అఁ అఁ...అదేటి బాబు మమ్మనీ బేమర్లలో గలిపేసుకోండి బాబు, ఏం బాబు కలిపేసుకోరా? బాబులు నవ్వులుతున్నారు.

ఇదుగోటి ఇకాపట్న వొచ్చేసినావు బతుకు సల్లగుండాలగాని గుడికి రావా? సాఁవి గుడికొత్తే కలుసుకోవా!...

నా పేరడుగుతారా బాబులు! సాఁవి పేరే బాబులూ...సింహాద్రి అప్పియ్యమ్మ.

ఉర్దూకవి

# ఫైజ్ అహ్మద్ ఫైజ్

వజీర్ రహ్మాన్

"అలజడి మా జీవితం
ఆందోళన మా ఊపిరి
తిరుగుబాటు మా వేదాంతం
ముళ్ళూ, రాళ్ళూ, అవాంతరా లెన్ని ఉన్నా
ముందుదారి మాది."

అని తన జీవన తత్వానికి నిర్వచన మిచ్చిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు కోవకు చెందినవాడు ఫైజ్ అహ్మద్ ఫైజ్; ఆధునిక ఉర్దూ కవిత్వంలో క్రొత్త శైలిని సృష్టించుతోన్న విప్లవకవి.

అంటాడు ఫైజ్ జైలు కటకటాలనుంచి:

"అహ్‌జుల్మ్‌కె మాతో లబ్ ఖోలో
చుప్ రహ్‌నేవాలో చుప్ కబ్‌తక్
కుఛ్ హష్ర్‌తో ఉన్‌సె ఉఠేగా
కుఛ్ దూర్‌తో నాలే జాయేంగే!"

[పీడిత జనమా! పెదవులు విప్పండి ఇంకా ఎంత కాల మిలా మూగవోయి వుంటారు? కొంత హాసమైనా ఆ పెదవులనుండి బయల్వెడలు తుంది. కొద్ది దూరమైనా మీ నినాదాలు విన బడ్తాయి.]

నిశ్శబ్దానికి నీరాజన మర్పిస్తూ నుంచుంటె లాభం లేదు. అనండి, ఓపిక ఉన్నంతవరకు. ఉద్యమించండి, మీలో శక్తి, ఊపిరి, ఉన్నంతవరకు. అంతా కలిసి అనండి—"ఆనందాల అవధులు త్రెంచుకు ఉరుకులెత్తే జగతికే జయమని; అనవరతం ఆశనే వరిస్తామని"—అని ఉత్సాహపరిచేడు ఫైజ్, తనవలెనే అన్యాయపు టిరుసులలో పడి నలిగిన దీన హీన జనసందోహాన్ని. క్రూర రక్తపిపాసులైన అధినేతల రక్తసిక్త హస్తాల మధ్య, ఉరికంబపు నీడలో నుంచొని, రౌద్రనాదాన్ని వినిపించి, క్రాంతి కవుల గౌరవాన్ని నిలబెట్టాడు ఫైజ్.

1947 వరకు భారత సైన్యంలో మేజర్‌గా పనిచేశాడు ఫైజ్. కాని "స్వాతంత్ర్యం" సిద్ధించేక తన పదవికి రాజీనామా యిచ్చి, "పాకిస్తాన్ టయిమ్స్" పత్రికకు ప్రధాన సంపాదకుడిగా జేరేడు. తన కత్తి వదలి కలాన్ని చేదాల్చిన సందర్భంలో అంటాడు:



ఫైజ్ అహ్మద్ ఫైజ్

"మలినిమ మబ్బులు ముసిరిన
యామినీ యవనికలు జీరాడే
ఇదా, ఉదయమిదా?
ఇన్నాళ్ళ శ్రమ ఫల
మిదా? యిదా? యిదా?......
"అగ్నిలెగయు పథాలు దాటి
శత్రువమ్ము వమ్ముచేసి,
నిశి నిమగ్న దాటి
పయనించిన మన కిదా గమ్యం?
ఇదా, యిదా యాత్రా ఫలితం?"

అందరికీ ఆనందసుఖాలు పంచియిచ్చే దినాలు ఇంకా ముందు వున్నాయి; ఆకలీ, బాధలు,